

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు





**Voice of the leader**

అనంతపురంలో కియా కార్ల కంపెనీలో తయారైనా కియా కారెన్స్ మోడల్ కారుకు అవార్డు రావడం అభినందనీయం. ఇది ఏపికి గర్వకారణం.



FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH



> కష్టాలు నిన్ను నాశనం చేసేందుకు రాలేదు. నీ శక్తి సామర్థ్యాలను బయటకు తీసి, నిన్ను నీవు నిరూపించుకునేందుకే వచ్చాయి. కష్టాలకు కూడా తెలియాలి. నిన్ను సాధించటం కష్టమని.
>
> – అబ్దుల్ కలాం

# నీకే సాధ్యం!

## చంద్రబాబు కోసం తెలుగుజాతి తహతహ

భరతమాత ముద్దుబిడ్డ డాక్టర్ ఎపిజే అబ్దుల్ కలాం నోటినుంచి జాలువారిన ఈ మాటలు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడుకు అచ్చుగుద్దినట్లు సరిపోతాయి. ఇదొక్కటే కాదు కలాం ఆలోచనలను ఒకసారి పరికిస్తే, వాటికి ప్రతిరూపంగా చంద్రబాబు కనిపిస్తారు. కాలంతో పరుగు, వయసుతో పోటీ పడి గెలవటం సాధ్యమా అంటే సామాన్యులకు అసాధ్యమనే చెప్పాలి. అయితే చంద్రబాబు ఆ రెండింటినీ జయించారు. చంద్రబాబు విజన్ ముందు కాలం మోకరిల్లింది. రెండు దశాబ్దాల అనంతరం జరుగనున్న పరిణామాలను ఊహించుకొని 1999లోనే రూపొందించిన విజన్ 2020, నేడు సాకారం కావటంతో ప్రపంచమే నివ్వెరపోయింది. తెలుగుజాతికి రానున్న పదిహేనేళ్లలో ఏం చేయగలననే దిశగా కార్యాచరణ సిద్ధం చేసుకోవటం చంద్రబాబుకే సాధ్యమైంది. అదేతరహాలో 2047 నాటికి దేశం ఏవిధంగా ఉండాలనే దిశగా తన ఆలోచనలను ప్రధాని నరేంద్రమోదీతో పంచుకుంటున్నారు. వయసు చంద్రబాబు మనసును తాకే సాహసం చేయలేక, దేహంతోనే సరిపెట్టుకున్నది. ఏడు పదులపైబడినా నవతరంతో పోటీ పడుతున్నారు. రోజుకు 16 గంటలకు పైగా పనిచేయటం, నిర్విరామ పర్యటనలు, మండుటెండలో, జోరు వానలోనూ గంటలకొద్దీ నిలబడి ఉపన్యసించటం వంటివి చంద్రబాబులోని మొక్కవోని సంకల్పాన్ని ప్రస్ఫుటం చేస్తున్నాయి. రాష్ట్రం క్లిష్ట పరిస్థితుల్లో వుండి, రాజధాని సైతం లేని అనాధ శిశువుగా నడిరోడ్డుపై ఆక్రందిస్తున్న తరుణంలో, ప్రజానీకం చంద్రబాబుకు పట్టంగట్టారు. ప్రజలకు కష్టం తెలియకుండా, పన్నులభారం మోపకుండా, రాష్ట్రాన్ని పొత్తిళ్ళలో సాకి ఎదుగుదలకు బాటలు వేశారు. అయితే ప్రస్తుతం రాష్ట్రం పతనం అంచుకు చేరుకొని విలవిలలాడుతోంది. తెలుగు జాతి మనుగడే ప్రశ్నార్థకంగా మారింది. ఈ స్థితిలో చంద్రబాబును తిరిగి అధికారపీఠం అవరోహింప చేసేందుకు యావత్ తెలుగుజాతి తహతహలాడుతోంది. చంద్రబాబు వంటి అసామాన్యుడు ఈ గడ్డ మీద జన్మించటం తెలుగుజాతి సుకృతం.

LISTEN WATCH

**అభిప్రాయం**

జగన్ హయాంలో రాష్ట్రానికి పెట్టుబడుల రాక ఆగిపోయిందని భావిస్తున్నారా?



| అవును | కాదు | చెప్పలేం |
|---|---|---|
| 94% | 3% | 3% |

రేపటి ప్రశ్న : జీవో నెంబర్ 1పై జోక్యం చేసుకోలేమని సుప్రీం కోర్టు ప్రభుత్వానికి చెంపపెట్టు అని భావించవచ్చా?

## చంద్రబాబు, లోకేష్‌లకు ప్రాణహాని: బుద్దా వెంకన్న

టిడిపి అధినేత చంద్రబాబునాయుడు జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్‌లకు ప్రాణహాని ఉన్నదని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుంచి అనుమతులు రాకపోయినా యువగళం పాదయాత్ర జరిగి తీరుతుందని స్పష్టం చేశారు. అడ్డుకోవాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని హెచ్చరించారు. 27వ తేదిన కుప్పంకు లక్షలాది మంది తరలి వస్తారని చెప్పారు.

LISTEN MORE

**చైతన్య దీపిక**



ఈ ప్రభుత్వం రాకముందు మనం ఒంటినిండా గుడ్డలు కట్టుకునేవోళ్లం నీకా విషయం గుర్తుందా?

## సికి ఒప్పందం రద్దు చేయాలి: గురజాల మాల్యాద్రి

వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్లు బిగించే ప్రతిపాదన ఉపసంహరించుకోవాలని తెలుగుదేశం పార్టీ కోరింది. ఏపీ ఈఆర్‌సీ బహిరంగ విచారణకు పార్టీ తరుపున హాజరైన జాతీయ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రి 14 డిమాండ్‌లతో కూడిన ప్రతిపాదనలను అందజేశారు. వినియోగదారులపై రూ.21వేల కోట్ల అదనపు భారంపడే సికి ఒప్పందాన్ని రద్దు చేయాలని, కనీస స్లాబ్ 50 యూనిట్లకు పెట్టాలని, 300 యూనిట్ల వినియోగ దారులకు విద్యుత్ చార్జీలు తగ్గించాలని, ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌కు ఎక్కడ నివాసం ఉన్నా వర్తింప చేయాలని, ప్రభుత్వ వత్తిడికి లోనై టెండర్ల అంచనాలు పెంచరాదని, బహిరంగ మార్కెట్‌లో ఏపీఈఆర్‌సీ సీలింగ్ రేటుకు మించి కొనరాదన్న డిమాండ్లు ఇందులో ఉన్నాయి.

దక్షిణ కోస్తా పేజీ 5



కోవూరులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికిలో పోలంరెడ్డి దినేష్‌రెడ్డి

రాయలసీమ పేజీ 6



తిప్పేస్వామి అరెస్ట్

ప్రజావాణి పేజీ 9



సుప్రీం తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు: బోండా

తెలంగాణ పేజీ 14



యువగళం పాట ఆవిష్కరించిన కాసాని

ఉత్తరాంధ్ర

చైతన్యరథం

https://www.telugudesam.org/

వచ్చే ఎన్నికల్లో వైసిపిని సాగనంపాలి. ప్రజలందరూ ఏకతాటిమీదకు వచ్చి ప్రజా ప్రభుత్వాన్ని, అభివృద్ధి చేసిన ప్రభుత్వాన్ని, యువతకు ఉద్యోగాలిచ్చే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలి.

- వెలగపూడి రామకృష్ణ బాబు, ఎమ్మెల్యే విశాఖ ఈస్ట్





# సామాన్యుల నెత్తిన గుదిబండలా ప్రభుత్వం

- జగన్ అస్తవ్యస్తపాలనతో ప్రజలకు ఇక్కట్లు
- టీడీపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు

వైసిపి ప్రభుత్వం అస్తవ్యస్త విధానాలు సామాన్యుల నెత్తిన గుదిబండలా తయారయ్యానని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, కురుపాం నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం భీమిలి జోన్ 3వ వార్డు నేరళ్లవలస కాలనీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు మాట్లాడుతూ ప్రజల నెత్తిన భస్మాసుర హస్తాలు పెట్టినట్లు పాదయాత్రలో అందరి తలలపై చేతులు వేసి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్ సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు. నేడు సామాన్యుల దగ్గర నుంచి మేధావులు, విద్యావంతుల వరకు అందరూ వైసిపి ప్రభుత్వం అవలంబిస్తున్న చెత్త విధానాలపై చర్చించుకుంటున్నారని తెలిపారు. ఇలాంటి పాలన దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఉండదన్నారు. ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వ తప్పిదాలను కోర్టులు ప్రశ్నిస్తున్నా మొండి వైఖరి అవలంబిస్తుందని అన్నారు.

ఎలా బతకడం

ఇదేం ఖర్మో

## వైసిపి పాలనలో సామన్యులకు తప్పని అవస్థలు

వైసిపి ప్రభుత్వంలో సామాన్యులు అవస్థలు పడుతున్నారని నెల్లిమర్ల నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి పతివాడ నారాయణ స్వామి నాయుడు అన్నారు. నెల్లిమర్ల మండలం పారసాం, బూరాడ పేటలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. నిత్యావసరాల ధరలు పెరిగి పేదలు అవస్థలు పడుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని చెప్పారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆహ్వానం

## తెలుగుదేశంలో చేరిన 50 కుటుంబాలు

హుకుంపేట మండలంలోని చీకుమద్దుల పంచాయతీ కేంద్రంలో పంచాయతీ టిడిపి నేతలు శుక్రవారం ఇదేం ఖర్మరా మన రాష్ట్రానికి అనే కార్యక్రమం నిర్వహించారు. మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. పంచాయతీ పరిధి గుమ్మడిగుంట నందిపుట్టు, చీకుమద్దుల, బొడ్డపాడు గ్రామానికి చెందిన సుమారు 50 కుటుంబాలు పలు పార్టీల నేతలు టిడిపిలో చేరారు. వారికి కిడారి కండువాలు కప్పి ఆహ్వానించారు.

సూచన

## వైసిపి ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో చరమగీతం పాడాలి

విజయనగరం జిల్లా టిడిపి అధ్యక్షుడు, చీపురుపల్లి నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ కిమిడి నాగార్జున ఆదేశాల మేరకు మండలంలోని గాదిల, మర్రివలస పంచాయతీలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి చేపట్టారు. వైసిపి ప్రభుత్వానికి చమరగీతం పాడండి అని ఆ గ్రామ టిడిపి నాయకులు ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళ్లి కోరారు. నిత్యవసర వస్తువుల రేట్లు, ఆర్టీసీ చార్జీలు అధికంగా పెరగడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.

# మన రాష్ట్రానికి పట్టిన ఖర్మను 2024 ఎన్నికల్లో వదిలించాలి

2019 ఎన్నికల్లో మన రాష్ట్రానికి పట్టిన ఖర్మను మనమే 2024 ఎన్నికల్లో మనమే వదిలించుకోవాలని శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు, పాతపట్నం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ అన్నారు. పాతపట్నం మండలం చంగుడి గ్రామంలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో వీరు పర్యటిస్తూ ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను, పెరిగిన ధరలను గురించి ప్రజలకు అవగాహన కలిగించారు. జగన్ అధికారం లోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధే లేదన్నారు.

పిలుపు

## వైసిపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

దోపిడీలు, దౌర్జన్యాలు, ప్రభుత్వ భూములు కబ్జాలు వంటి అరాచకాలు పెరిగి పోయాయని ప్రజలకు అవగాహన కలిగించారు. వచ్చే ఎన్నికల్లో జగన్ గెలిస్తే సామాన్యులు బతుకులు దుర్భరం అవుతాయని, టిడిపిని గెలిపించాలని రామ్మోహన్‌నాయుడు కోరారు.



LISTEN

పాతపట్నం నియోజకవర్గంలో నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యుడు కింజారపు రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు. ప్రజలు చెప్పిన సమస్యలను రాసుకుని, పరిష్కారిస్తానని చెప్పారు.



# రాష్ట్రంలోఉపాధి తగ్గి నిరుద్యోగం పెరిగి పోతోంది: కోరాడ

రాష్ట్రంలో ఉపాధి తగ్గుముఖం పట్టిందని నిరుద్యోగం పెరిగిందని చీపురుపల్లి నియోజకవర్గం టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు కోరాడ రామకృష్ణ అన్నారు. గరివిడిలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం లేదన్నారు. నిరుద్యోగం పెరిగిపోయింది అన్నారు. కనీసం ఉపాధి అవకాశాలు కల్పించి ప్రతి ఒక్కరిని ఆదుకోవాలని అన్నారు. బీసీలకు, ఎస్సీలకు చదువుకో తగిన అవకాశం కల్పించాలన్నారు. అదే విధంగా ఉత్తరాంధ్ర ప్రాంతంలో మంచి నైపుణ్యం గల విద్యార్థులు ఉన్నారని ఆయన గుర్తు చేశారు వీరందరికీ నైపుణ్య శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తే వారి భవిష్యత్ బాగుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇలాంటి యువతకు కనీసం ఎటువంటి అవకాశాలు లేకుండా చేస్తున్న ఈ వైసిపి ప్రభుత్వానికి సరైన బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలింపించి, చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలని ఆయన కోరారు.

గోదావరి

చైతన్యరథం

https://www.telugudesam.org/

> అమలుకాని హామీలతో అధికారం చేపట్టిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మాట తప్పి మడమ తిప్పారు. మద్యాన్ని ఆదాయ వనరుగా చేసుకుని అసమర్థ పాలన సాగిస్తున్నారు.
> -గొల్లపల్లి సూర్యారావు, మాజీ మంత్రి



# ప్రజల సమస్యలు తెలుసుకుని అండగా ఉండేందుకే 'యువగళం' పాదయాత్ర

-పోస్టర్ ఆవిష్కరణలో బొరగం
-వినాయక ఆలయంలో పూజలు

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జనవరి 27వ తేదీ నుంచి యువగళం పేరుతో చేస్తున్న పాదయాత్రకు మద్దతుగా కొయ్యలగూడెం టౌన్‌లో యువగళం పోస్టర్ ఆవిష్కరించారు. స్థానిక వినాయక ఆలయంలో పాదయాత్ర దిగ్విజయంగా జరగాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బొరగం మాట్లాడుతూ రాష్ట్రంలో అసమర్ధ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వారు ఎదుర్కొంటున్న సమస్యల్ని తెలుసుకుని ప్రజలకు అండగా ఉండటానికి లోకేష్ పాదయాత్ర చేస్తున్నారన్నారు. సైకో పాలన పోయి సైకిల్ పాలన వస్తేనే రాష్ట్రం సుభిక్షం.



LISTEN

కొయ్యలగూడెం టౌన్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం బొరగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో యువగళం పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సైకో పోవాలి సైకిల్ రావాలంటే ఓటుతో జగన్‌ను గద్దె దింపాలి: గన్ని

భీమడోలు మండలం భీమడోలు గ్రామంలో కోఆపరేటివ్ బాంక్ ఏరియాలో జరిగిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఏలూరు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి సమస్యలను తెలుసుకుని పార్టీ ఇచ్చిన నమూనా పత్రంలో రాసుకున్నారు. గన్ని మాట్లాడుతూ, సైకో పోవాలి సైకిల్ రావాలి అంటే మనందరం చైతన్యవంతులై రాబోయే ఎన్నికలలో ఓటు ఆయుధంతో జగన్‌ను గద్దె దింపాలని పిలుపునిచ్చారు. జగన్ అన్ని వర్గాలను మోసం చేశాడు. ఉద్యోగులు జీతం మహాప్రభో అంటూ గవర్నర్ చుట్టూ తిరుగుతున్నారని అన్నారు.

### ప్రజల వద్దకు

## సమస్యలు పరిష్కరిద్దాం

ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి టిడిపి వినూత్నంగా ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం చేపట్టింది. తణుకు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆరిమిలి ఆధ్వర్యంలో తణుకు మండలం ముద్దాపురంలో ఇంటింటికి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు.

### కొవలేం

## వైసిపి పాలనలో నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటాయి

నరసాపురం మండలం రాజుగారి తోట గ్రామంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో నరసాపురం టిడిపి ఇంచార్జ్ పొత్తూరు రామరాజు పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నిత్యావసరాల ధరలు భారీగా పెరిగిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో నర్సాపూర్ మండల అధ్యక్షులు వాతాడి ఉమామహేశ్వరరావు, గ్రామ అధ్యక్షులు రాయుడు ప్రసాదు, రాయుడు లక్ష్మణరావు, రాయుడు నాగరాజు, శ్రీరామచంద్రుడు, చినిమిల్లి యుగేందర్, దండుబోయిన నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షిప్తం

### సేవా కార్యక్రమం

## రావులమ్మ ఆలయం వద్ద అన్నసమారాధన

జగ్గంపేట గ్రామదేవత రావులమ్మ తల్లి ఆలయం వద్ద భారీ అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. ముందుగా రావులమ్మ అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జ్యోతుల నవీన్ భక్తులకు అన్న ప్రసాదం వడ్డించారు.

### నిజం చెబుదాం

## రామచంద్రపురం పట్టణంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి

రామచంద్రపురం పట్టణంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ రెడ్డి సుబ్రహ్మణ్యం ఆదేశాలమేరకు 12వ వార్డులో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం జరిగింది. ప్రభుత్వ వైఫల్యాలపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జి మేడిశెట్టి సూర్యనారాయణ, జాస్తి విజయలక్ష్మి , ఖండవల్లి దుర్గాదేవి, బళ్ళ లక్ష్మి, కొసనా శ్రీనివాసరావు, పంపన శ్రీను, పితాని శ్రీనివాసు , అనుసూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### అస్తవ్యస్తం

## జగన్ పాలనలో అరాచకాలు ప్రజలకు తెలపండి

జగన్ పాలనలో జరుగుతున్న అరాచకాలను కార్యకర్తలు ప్రజలకు వివరించాలని తెలుగు యువత మండల అధ్యక్షుడు ముత్యాల బాబి పిలుపునిచ్చారు. టీడీపీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీడీపీ విజయమే లక్ష్యంగా తెలుగు యువత కార్యకర్తలు విశేష కృషిచేసి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలన్నారు. ఈనెల 23న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ జన్మదినోత్సవ కార్యక్రమాలపై చర్చించారు.



LISTEN

జగ్గంపేట రావులమ్మ అమ్మవారి ఆలయం వద్ద జరిగిన అన్నదాన కార్యక్రమంలో జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్, ఎస్‌వీఎస్ అప్పల రాజు తదితరులు

చైతన్యరథం

https://www.telugudesam.org/

ఏ రాష్ట్రంలోనూ లేనట్టుగా మన రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు కూడా ఇచ్చుకోలేని దుస్థితిలో ఉన్నాం. కేంద్రం స్పందించి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై సమీక్ష చేయాలి.

- ధూళిపాళ్ల నరేంద్రకుమార్, టిడిపి సీనియర్ నేత



# సర్పంచుల నిధులు, విధులను కాంక్షిస్తూ 23న రౌండ్‌టేబుల్ సమావేశం

ఆహ్వానం

సర్పంచుల నిధులు, విధులు, అధికారాల సాధన కోసం, కేంద్ర ప్రభుత్వం 14,15వ ఆర్థిక సంఘం ద్వారా 12,918 గ్రామాల సర్పంచులకు పంపిన రూ.8,660 కోట్ల రూపాయలను తిరిగి ఇవ్వాలని రాష్ట్ర సర్పంచులు డిమాండ్ చేశారు. ఈనెల 23న విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చాంబర్ ఆధ్వర్యంలో జరిగే అఖిలపక్షాల రౌండ్‌టేబుల్ సమావే శానికి హాజరుకావాలని శనివారం పలు పార్టీల నాయకులకు ఆహ్వానాన్ని అందించారు. గ్రామ సచివాలయాలను సర్పంచుల ఆధ్వర్యంలోకి తేవాలని, సర్పంచులకు, ఎంపీటీసీలకు రూ.15 వేలు, ఎంపీపీలు, జడ్పీటీసీలకు రూ.30వేల గౌరవ వేతనం ఇవ్వాలని, గతంలో మాదిరిగా నరేగా నిధులు కూడా సర్పంచులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాత పద్ధతి లోనే పంచాయతీలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని, మూడున్న రేళ్లగా రాష్ట్ర ప్రభుత్వం నిలిపి వేసిన గ్రామ పంచాయతీల బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. సమావేశా నికి హాజరై మద్దతు తెలియజ ేయాలని ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చాంబర్ అధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్రసాద్ కోరారు.

అభ్యర్థన

## సలహాలు, సూచనలివ్వండి

అఖిలపక్ష రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొని, సర్పంచుల పోరాటానికి మద్దతు తెలపాలని సర్పంచుల సంఘ నాయకులు తెలిపారు. పంచాయతీల బలోపేతం కోసం నాయకులు తమ సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు.




LISTEN

ఎపిఈఆర్‌సి నిర్వహిస్తున్న బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణకు టిడిపి తరుపున హాజరై డిమాండ్‌ల పత్రం అందజేసిన పార్టీ జాతీయ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రి.



LISTEN

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా మైలవరం నియోజకవర్గం జి.కొండూరు మండలంలోని చెవుటూరులో స్థానికుల సమస్యలు నమోదు చేసుకుంటున్న మాజీ మంత్రి దేవినేని ఉమా

సమీక్ష

## టిడిపి విజయానికి కలిసికట్టుగా పనిచేయాలి

ఎన్నికలకు ఎక్కువ సమయం లేదని, పార్టీ నేతలు, క్లస్టర్లు, యూనిట్ ఇన్‌చార్జులు, బూత్ లెవెల్ కన్వీనర్లు దూకుడుగా ముందుకు సాగాలని మాజీమంత్రి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. 14, 18 వార్డుల ప్రెసిడెంట్లు, సెక్రటరీలు, బూత్ లెవెల్ కన్వీనర్లతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి', ఓట్ల తొలగింపు, చేర్పుల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బూత్ కన్వీనర్లు ఏ విధంగా వారి బాధ్యత నిర్వహించాలి.. వంటి విషయాలపై ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంపై ప్రజలు విసుగెత్తిపోయారని, జగన్ పథకాలు, ప్రకటనలు ఒట్టి డొల్ల అనుకుంటు న్నారన్నారు. రాష్ట్రంలో వైసిపికి ఎదురుగాలి వీస్తోందని, ప్రభుత్వ వ్యతిరేకత తీవ్రంగా ఉందన్నారు. ప్రతి గ్రామాల్లో, పట్టణాల్లో చిన్న, పెద్ద నాయకులు సమరస్ఫూర్తితో ముంద డుగు వేయాలని. పార్టీ నేతలంతా ఎన్నికల యుద్ధానికి సిద్ధం కావాలని, పార్టీ విజయానికి గట్టిగా కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

ఆవేదన

## వైసిపి పాలనతో రాష్ట్ర ప్రజలు విసుగెత్తిపోయారు

వైసిపి పాలనతో రాష్ట్ర ప్రజలు విసుగెత్తిపోయారని టిడిపి నందిగామ నియోజకవర్గ ఇన్‌చార్జి తంగిరాల సౌమ్య అన్నారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా కంచికచర్ల టౌన్‌లోని అంబేద్కర్ కాలనీలో శనివారం ఐదోరోజు ఆమె పర్యటించారు. 'సైకో పోవాలి.. సైకిల్ రావాలి..' అని నినాదాలు చేశారు. ఇంటింటికీ తిరిగి సౌమ్య ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రతిచోటా ఆమెకు బ్రహ్మరథం పట్టారు.

ఆందోళన

## గుంటూరులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి

గుంటూరు తూర్పు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ ఆధ్వర్య ంలో శనివారం నెహ్రూనగర్‌లో 'ఇదేం ఖర్మ భవన నిర్మాణ కార్మికులకు..' కార్యక్రమం నిర్వహించారు. టిడిపి గుంటూరు తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి మొహమ్మద్ నసీర్ అహ్మద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం వచ్చాక ఇసుక రేటు పెంచి భవన నిర్మాణ కార్మికులకు పని లేకుండా చేశారన్నారు. సైకో పోవాలంటూ అని నినదించారు.

విజ్ఞాపన

## ధాన్యం కొనుగోలు వెంటనే చేపట్టాలని ఆర్డీవోకు వినతి

ధాన్యం కొనుగోలు వెంటనే చేపట్టాలని, గిట్టుబాటు ధర కల్పించాలంటూ రైతులు, రైతు నాయకులతో కలిసి నందిగామ టిడిపి నాయకులు శనివారం ఆర్డీవోకు వినతిపత్రం అందజే శారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, తంగిరాల సౌమ్య తదితరులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్ల కోసం రైతులు ఆశగా ఎదురు చూస్తున్నారన్నారు. గోనె సంచులు కూడా సరఫరా చేయలేకపోతున్నారన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



రైతులకు పంటనష్టాన్ని అందించే పరిస్థితిలో ప్రభుత్వం లేకపోవటం దారుణం. నిత్యాసవరాల ధరలు పెరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయం.

- సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, మాజీ మంత్రి

## ఇలాగైతే ఎలా...

భావ్యం కాదు

### చెక్ బౌన్స్‌లపై అసత్య ప్రచారాలు తగదు: గోచిపాతల

చంద్రబాబు ఇచ్చిన చెక్కులు బౌన్స్ అయ్యాయని వైసిపి అసత్య ప్రచారాలు చేయడం దౌర్భాగ్యమైన టిడిపి అధికార ప్రతినిధి గోచిపాతల మోషే అన్నారు. 8మంది మృతుల కుటుంబ సభ్యులకు టిడిపి తరవున ఇచ్చిన చెక్కులు ఏ ఒక్కటి కూడా బౌన్స్ కాలేదన్నారు. వైసిపి కావాలనే రాద్ధాంతం చేస్తోందని అసత్య ప్రచారాన్ని అడ్డుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

తెలుసుకోండి

### పాదయాత్రను జీఓతో అడ్డుకోవాలనుకోవడం అవివేకం: గొట్టిపాటి

రాష్ట్ర ప్రభుత్వ విధానాలతో విసిగిన ప్రజలను అక్కున చేర్చుకునేందుకు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువ గళం పేరుతో పాదయాత్ర చేపట్టారని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఈనెల 27 నుంచి రాష్ట్రంలో ప్రారంభం కాబోతున్న యువగళంలో యువకులు ఉత్సాహంగా పాల్గొనాలని రవికుమార్ పిలుపునిచ్చారు. జీవో అడ్డుకోవాలనుకోవడం అవివేకమన్నారు.

అభ్యర్థన

### వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశాన్ని గెలిపించాలి

కోవూరు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పోలం రెడ్డి దినేష్ రెడ్డి బుచ్చిరెడ్డిపాలెం మండలంలో పర్యటించారు. పెనుబల్లిలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికిలో పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




LISTEN

కోవూరు నియోజక వర్గంలోని పెనుబల్లిలో జరిగిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికిలో పాల్గొన్న టిడిపి ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి తదితర నాయకులు.

# ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని స్థితిలో వైసీపీ ప్రభుత్వం: నారపుశెట్టి

ఇదేం పాలన

ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని దయనీయస్థితిలో వైసిపి ప్రభుత్వం ఉందని మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు ధ్వజమెత్తారు. దర్శి నగర పంచాయతీలోని 5వ వార్డులో శుక్రవారం రాత్రి ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీతాలు సకాలంలో ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఉద్యోగ సంఘాల నాయకులు గవర్నర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించటం వైసిపి అసమర్థ పాలనకు నిదర్శనమన్నారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ అవినీతి అక్రమాలు, అరాచకాలకు పాల్పడుతున్నారని విమర్శించారు.

పిలుపు

### అరాచక పాలనకు చరమగీతం పాడాలి

అందరి క్షేమాన్ని కాంక్షిస్తూ పాలనచేపట్టిన తెలుగు దేశానికి వచ్చే ఎన్నికల్లో పట్టం కట్టాలని పాపారావు కోరారు. వైసిపి అరాచక పాలన నుంచి ఆంధ్రాను కాపాడాలని, చంద్రబాబును ముఖ్యమంత్రిని చేస్తేనే రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందన్నారు.

ఇసుక, రేషన్‌బియ్యం, అక్రమ మద్యం వ్యాపారాలతో వైసిపి పాలకులు మునిగి తేలుతూ అక్రమార్జన చేస్తున్నారని ధ్వజమెత్తారు. వచ్చే ఎన్నికల్లో వైసిపి అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, జిల్లా తెలుగు మహిళా నాయకురాలు ఎం. శోభారాణి, దర్శి పట్టణ టీడీపీ అధ్యక్షుడు యాదగిరి వాసు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు పుల్లలచెరువు చిన్నా, టీడీపీ నాయకులు పారా గాలయ్య, సంగా తిరుపతిరావు, జీసీ గురవయ్య, నారపుశెట్టి మధు, ఐటీడీపీ నియోజకవర్గ కన్వీనర్ రామయ్య, జీసీ అనిల్ పాల్గొన్నారు.



LISTEN

టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావుతో శనివారం ఒంగోలులో భేటీ అయిన మార్కాపురం మాజీ ఎమ్మెల్యే, కందుల నారాయణ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ వక్కలగడ్డ మల్లికార్జున.

### దళితుల సమస్యలపై ఐక్యంగా పోరాటం

నెల్లూరు జిల్లా టిడిపి కార్యాలయంలో రూరల్ నియోజకవర్గ టిడిపి ఎస్సీ సెల్ ముఖ్య నేతలతో సమావేశాన్ని నిర్వహించారు. టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మాతంగి క్రిష్ణ , రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు శైలేంద్ర బాబు మాట్లాడుతూ దళితుల సమస్యలపై పోరాడటానికి అందరం ఏకం కావాలన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వం చేసిన ఎస్సీ కార్పొరేషన్ ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు అభివృద్ధి పనుల గురించి ప్రజలకు తెలియజేయాలన్నారు. జగన్ ప్రభుత్వంలో రద్దు చేసిన పథకాలు, దళితుల మీద దాడులు అరాచకాలు గురించి త్వరలో ఎస్సీ కాలనీల గడప గడపకు తిరిగి ప్రజలకు తెలియజేయాలన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/

> రాష్ట్రంలో అభివృద్ధి అటకెక్కింది. ప్రజల సమస్యల గురించి పట్టించుకునే వారు కరువయ్యారు. సీఎం జగన్ తాడేపల్లి ప్యాలెస్‌కే పరిమితమై పాలనను అటకెక్కించారు.
>
> – ఆర్.శ్రీనివాసరెడ్డి, టిడిపి కడప నేత



## సంక్షిప్తం

నిర్బంధం

### టిడిపి నాయకుడు జితేంద్రగౌడ్ హౌస్ అరెస్టు

మంత్రి ఉషశ్రీ చరణ్ అక్రమాలపై నిరసన వ్యక్తం చేయడానికి వెళుతున్న టిడిపి గుంతకల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే ఆర్.జితేంద్రగౌడ్‌ను పోలీసులు శనివారం హౌస్ అరెస్టు చేశారు. కంబదూరు మండలం నూతిమడుగు పొలాల్లోకి వెళ్తున్నారన్న ముందస్తు సమాచారంతో పోలీసులు జితేంద్ర గౌడ్‌ను ఆయన స్వగృహం వద్దే అడ్డుకున్నారు. జితేంద్ర గౌడ్ మాట్లాడుతూ హౌస్ అరెస్టు చేయడం ప్రజాస్వామ్యమా అని ప్రశ్నించారు.

నిరసన

### టిడిపి నాయకుల హౌస్ అరెస్టులపై ఖండన

మంత్రి ఉషశ్రీ చరణ్ కుటుంబ సభ్యుల భూదందాపై సమగ్ర విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని అనంతపురం జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ పూల నాగరాజు డిమాండ్ చేశారు. మంత్రి అక్రమాల గురించి ప్రశ్నించిన టిడిపి నాయకులు, కార్యకర్తలను నిర్బంధించే ప్రయత్నం చేయడాన్ని ఆయన తప్పుబట్టారు. టిడిపి రాష్ట్ర నాయకుడు మారుతి చౌదరిని పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండించారు.

నిరుత్సాహం

### సుజలాన్ భూముల సందర్శనకు వెళ్తున్న టిడిపి నేతల అరెస్ట్

సుజలాన్ భూముల సందర్శనకు వెళ్తున్న టిడిపి సత్యసాయి జిల్లా అధ్యక్షుడు బికే పార్థసారథిని కనగానపల్లి పోలీసులు శనివారం అరెస్టు చేశారు. కనగానపల్లి మండల పరిధిలోని నూతిమడుగు భానుకోట గ్రామ సమీపంలో సుజలాన్ కంపెనీకి చెందిన భూములను సందర్శించడానికి వెళ్తున్న నాయకులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల తీరుపై టిడిపి నాయకులు, కార్యకర్తలు మండిపడ్డారు.



LISTEN

మంత్రి ఉషశ్రీ, చరణ్ అక్రమాలు, ఆమె కుటుంబ సభ్యుల భూదందాలపై నిరసన వ్యక్తం చేయడానికి వెళ్తున్న శాసనమండలి మాజీ సభ్యుడు గుండుమల తిప్పేస్వామిని అరెస్టు చేస్తున్న పోలీసులు

పోరాటం

### తంబళ్లపల్లెలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి శంకర్ యాదవ్ ఆదేశాల మేరకు శనివారం రెడ్డికోట పంచాయతీలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం జరిగింది. టిడిపి మండల అధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పనితీరు, రైతుల సమస్యలు, అక్రమ ఇసుక రవాణా, విద్యుత్ చార్జీల పెంపు, మహిళలకు రక్షణ లేకపోవడం, రోడ్ల సమస్యలు, రైతు పంటకు గిట్టుబాటు ధర లేకపోవడం వంటి సమస్యలను వివరించారు.

# జగన్ అబద్ధాలు చెప్పి గద్దెనెక్కారు పథకాలన్నీ నీరుగార్చారు

**కార్యకర్తల శిక్షణ శిబిరంలో టిడిపి మైదుకూరు నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్టా సుధాకర్ యాదవ్**

జగన్ ఎన్నో అబద్ధాలు చెప్పి గద్దెనెక్కారని, పథకాలన్నీ నీరుగార్చారని టిడిపి మైదుకూరు నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్టా సుధాకర్ యాదవ్ అన్నారు. మైదుకూరు నియోజకవర్గం పరిధిలోని అన్ని మండలాల, మునిసిపల్ నాయకులు, కార్యకర్తల శిక్షణ శిబిరం శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ మద్య నిషేధం చేస్తామని చెప్పి, మందును ఏరులై పారేలా చేశారన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఎలా దోచుకుతింటున్నారో అందరికీ తెలుసన్నారు. మైదుకూరు నియోజకవర్గంలో దౌర్జన్యాలు, అరాచకాలు ఎక్కువయ్యాయని, చంద్రబాబుకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక జీవో 1ను తెచ్చారన్నారు. అంతా కలిసి సమష్టిగా ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు. టిడిపి పార్లమెంట్ అధ్యక్షుడు మల్లెల లింగారెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఇంత దుర్మార్గ పరిపాలన ఏ దేశంలో లేదని, ఎన్ని రకాల అరాచకాలు ఉన్నాయో అన్నీ ఈ ప్రభుత్వం చేస్తోందని చెప్పారు. వైసిపికి ఒకసారి అవకాశం ఇచ్చి తప్పు చేశామని ప్రజలు పశ్చాత్తాప పడుతున్నారని పేర్కొన్నారు.

> డిమాండ్
>
> **రాజధానిని కడపలో పెట్టాలి**
>
> రాజధాని కడపలో పెడితే బాగుంటుందని, ఏడు జిల్లాలకు మధ్య మార్గం అవుతుందని పుట్టా సుధాకర్ యాదవ్ అన్నారు. 151 సీట్లను కొల్లగొట్టేలా టిడిపి నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని చెప్పారు.



LISTEN

మైదుకూరు నియోజకవర్గ టిడిపి నాయకులు, కార్యకర్తల శిక్షణ శిబిరంలో పాల్గొన్న ముఖ్య నాయకులు

# రాష్ట్రీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/

పర్యావరణ పరిరక్షణ కోసమంటూ ప్రత్యామ్నాయం ఏమీ చూపకుండా ఫ్లెక్సీలను నిషేధించడం వల్ల లక్షలాది మంది కుటుంబాలతో నడిరోడ్డున పడ్డారు.

– నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి





LISTEN

పొన్నూరు పట్టణంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర, టిడిపి నాయకులు.

అన్యాయం

## అక్రమాలు ప్రశ్నిస్తే అరెస్టు చేస్తారా

అక్రమాలపై ప్రశ్నిస్తే అరెస్ట్ చేయడం ఏంటని అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి ఉషశ్రీ కళ్యాణదుర్గం నియోజకవర్గంలో వందల ఎకరాల భూములలో అక్రమాలకు పాల్పడిందని వీటిపై చర్చించడానికి కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఉమామహేశ్వర్ నాయుడు, శ్రీధర్ చౌదరి, ఆదినారాయణ, ఆవుల కృష్ణయ్యను అరెస్ట్ చేసి స్టేషన్ కి తరలించడం తీవ్ర అన్యాయమన్నారు.



ఘనస్వాగతం

## వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును సిఎం చేయాలి

వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటేసి చంద్రబాబును సిఎంను చేయాలని టిడిపి ఇంచార్జ్ దేవగుడి భూపేష్ సుబ్బ రామిరెడ్డి అన్నారు. మైలవరం మండలం పొన్నంపల్లె గ్రామంలో శనివారం ఇదేం ఖర్మ - మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదటగా గ్రామంలో సర్వమత ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం యువకులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రతి ఇంటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ రానున్న ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి నన్ను ఎమ్మెల్యేగా చంద్రబాబుని ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు. అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు పూర్తవుతున్న ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని నెరవేర్చలేదన్నారు. నిబంధనల పేరుతో లబ్ధిదారులను వేదనకు గురి చేస్తున్నారన్నారు. జగన్ మోసాలతో రాష్ట్ర ప్రజానీకం శిక్ష అనుభవిస్తున్నారన్నారు.

అంతా సిద్ధం

# యువగళంతో వైసీపీ వెన్నులో వణుకు

### యువతలో చైతన్యం నింపేందుకు యువగళం
### జగన్ తప్పులకు ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లకు కోర్టులలో చీవాట్లు

తెలుగుదేశం పార్టీ యువ నేత నారా లోకేష్ యువగళంతో వైసిపి వెన్నులో వణుకు మొదలైందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్, మాజీ మంత్రి, పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర అన్నారు. శనివారం గొల్లపూడి కార్యాలయంలో సమావేశమై పార్టీ కార్యక్రమాలపై చర్చించారు. ఈ నెల 27న కుప్పం నుంచి మొదలవుతున్న యువగళం పాదయాత్రకు ఆటంకాలు సృష్టించేందుకు వైసిపి ప్రయత్నాలు చేస్తోందన్నారు. చంద్రబాబు ఎక్కడ పర్యటించినా ప్రజల నుంచి ఊహించని రీతి లో స్పందన వస్తోందన్నారు. ఈ సందర్భంలో లోకేష్ పాదయాత్ర ద్వారా రోడ్డెక్కితే తమ పరిస్థితి ఏంటని వైసిపి నేతలు, మంత్రులు కంగారుపడుతున్నారన్నారు. జగన్ నాలుగేళ్ల పాలనలో ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తూ ఏ ప్రభుత్వం కూడా ఇన్నిసార్లు కోర్టు ద్వారా చివాట్లు తినలేదన్నారు. ఆ ఘనత జగన్ ప్రభుత్వానికే దక్కిందని ఎద్దేవా చేశారు. కోర్టులో ప్రభుత్వం తప్పు చేస్తోందని చిన్నపాటి కామెంట్ వచ్చినా ఆ ప్రభుత్వంలోని సీఎంలు సిగ్గుతో తలదించుకునేవారు.. కొందరైతే రాజీనామాలకు కూడా సిద్ధపడ్డారన్నారు. కానీ జగన్ ప్రభుత్వం చేస్తున్న తప్పులపై ఐఏఎ ఏలు, ఐపీఎసలను కోర్టు చివాట్లు పెడుతుంటే వారు బోనులో చేతులు కట్టుకుని నిలుచునే పరిస్థితిని జగన్ తెచ్చారన్నారు. ఈ నేపథ్యంలో జగన్ ప్రభుత్వం యువతకు చేస్తున్న మోసాన్ని వివరించేందుకు, యువతలో చైతన్యం పెంచేందుకు రాష్ట్రం మొత్తం 400 రోజులు 4వేల కిలోమీటర్లు యువగళం పేరుతో లోకేష్ గారు పాదయాత్ర చేస్తున్నారు. జనం కోసం యువగళం పాదయాత్రకు ప్రజలు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని మద్దతు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు చెన్నుపాటి గాంధీ, మోటమర్రి బాబా ప్రసాద్, కొత్త నాగేంద్ర కుమార్ (నాగబాబు), డూండీ రాకేష్, గూడపాటి పద్మశేఖర్, నూతులపాటి వెంకటేశ్వరరావు (నారద), జాలిపర్తి గోపాలకృష్ణ, వడ్లమూడి చలపతిరావు, షేక్ కరీముల్లా, ఇరుగులపాటి దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

నిరసన

## పెనుగొండలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

సత్యసాయి జిల్లా పెనుగొండ నియోజకవర్గం సోమందేపల్లి మండల కేంద్రంలోని శివనగర్‌లో టిడిపి ఆధ్వర్యంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం శనివారం నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో ప్రజా సమస్యలు తెలుసుకొని కరపత్రాలు పంచిపెట్టారు. టౌన్ అధ్యక్షుడు సూరి ఇంచార్జ్ పెద్దకొడుపల్లి మురళి, మాజీ ఎంపిటిసి కృష్ణ క్లస్టర్ ఇంచార్జి గుట్టే గోవిందు, బూత్ కన్వీనర్ సూరి, ఐటిడిపి ఉపాధ్యక్షుడు డివి ఆనంద్, ఎం జై సింహ తదితరులు పాల్గొన్నారు.

# పాదయాత్ర విజయవంతం కావాలని రాష్ట్రవ్యాప్తంగా పూజలు

నారా లోకేశ్ తలపెట్టిన యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని రాష్ట్రంలోని తెలుగు మహిళలు పూజలు నిర్వహించారు. చాలా చోట్ల సర్వమత ప్రార్ధనలు నిర్వహించారు. పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం ముత్యాలపల్లి గ్రామంలో బండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో శనివారం టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెనుకొండ ఊరువాకిలి శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం, శ్రీ బాబయ్య స్వామి దర్గా, చర్చిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



LISTEN

రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర విజయవంతం కావాలని సర్వమత ప్రార్ధనలు నిర్వహించారు టిడిపి శ్రేణులు.

# సంపాదకీయం

పార్టీ పాటలు

https://www.telugudesam.org/

ఆ సంవత్సరం ఈ రోజు

1885



మాడపాటి హనుమంతరావు జయంతి. నిజాం పాలనలో ఆంధ్రోద్యమం వ్యాప్తికి కృషి చేసి ఆంధ్ర పితామహుడని బిరుదు పొందారు.




చైతన్యరథం

ఆదివారం, 22 జనవరి 2023

1923 100 2023

పుట్టినరోజు

ఎన్ టి రామారావు




శ్రీ కృష్ణ పాండవీయం

1966 జనవరి 13న విడుదలైన శ్రీ కృష్ణ పాండవీయం చిత్రం ద్వారా "దర్శకునిగా" వెండితెరపై మొదటిసారిగా అన్న ఎన్.టి.అర్ పేరు ప్రచురితమైనది.

శతవసంతాల యుగపురుషునికి నీరాజనం

## జగన్ సర్కారుకు డబుల్ షాక్

జగన్ సర్కారుకు ఒకేరోజు రెండు కోర్టులు దిమ్మ తిరిగేటట్టు చేశాయి. కోర్టు ఆదేశాలు ధిక్కరించడం, అక్షింతలు వేయించుకావడం అలవాటుగా మారిన వైసీపీ సర్కార్ వీటిని పట్టించుకోకపోవచ్చు గాని ప్రజల దృష్టిలో మాత్రం చులకన భావన ఏర్పడుతుంది. ఇందులో సంకుచిత బుద్ధితో జారీ చేసిన నెంబర్ వన్ పై జోక్యం చేసుకోవడానికి సుప్రీంకోర్టు నిరాకరించడం ఒకటైతే, హైకోర్టులో ప్రజావేదిక కూల్చివేత అంశాన్ని న్యాయమూర్తి ప్రస్తావించి వ్యాఖ్యలు చేయడం మరొకటి. జీవో నెంబర్ వన్ పై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తితో కూడిన ధర్మాసనం విచారణ చేపడుతుందని సుప్రీం కోర్టు పేర్కొనడం గమనించదగ్గ విషయం. జీవో నెం1 అమలును నిలుపు చేస్తూ హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వులను సవాలు చేస్తూ సుప్రీంలో పిటిషన్ దాఖలు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి ఎదురు దెబ్బ తగిలింది. అలాగే ప్రజాధనం వృధా కాకూడదనే ఉద్దేశంతో అని హైకోర్టులో కూనిరాగాలు తీసిన ప్రభుత్వాన్ని న్యాయమూర్తి గట్టిగానే మందలించారు. ఈ సందర్భంగా ప్రజావేదిక కూల్చివేత విషయాన్ని ప్రస్తావించి ఆశ్చర్యపరిచారు. ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఇతర నిర్మాణాలు జరగరాదని హైకోర్టు ఆదేశా లకు భిన్నంగా ప్రభుత్వం అక్కడే సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసింది. వాటిపై దాఖ లైన పిటిషన్ విచారణ సందర్భంగా ప్రజాధనం వృధా కాకుం డా వాటిని స్కూల్ ప్రయోజనాలకే వాడుతున్నామంటూ సర్కార్ తరపు న్యాయ వాది అన్న వెంటనే న్యాయమూర్తి ప్రజా వేదిక కూడా ప్రభుత్వ ధనంతో కట్టిందే కదా ఎందుకు కూల్చారని ప్రశ్నించారు.

## సామాజిక అభివృద్ధి చిన్నాభిన్నం

జగన్ జమానాలో అన్ని వ్యవస్థల మాదిరిగానే సామాజిక అభివృద్ధి కూడా చిన్నభిన్నమైపోయింది. ఈ అంశంతో పాటు విద్య, వైద్య రంగాల్లోనూ ఏపీ బాగావెనకబడిపోయింది. ఈ విషయాల్లో రాష్ట్రస్థాయి ఈశాన్య రాష్ట్రాల కంటే హీనంగా మారిందని ఒక అధ్యయన నివేదిక వెల్లడించింది. ఈ నిజాలు ఏపీ పాలనలోని లొసుగులు బండారాన్ని వెలుగులోకి తెచ్చింది. అన్ని రంగాలలో రాష్ట్రం బ్రహ్మాండమైన ప్రగతిని సాధిస్తున్నదని భుజాలు ఎగరేసుకుంటూ చెబుతున్న వైసిపి నాయకులు ప్రస్తుతానికి ఆ వ్యాయామం కట్టిపెట్టి నిజాలను గ్రహించ టానికి, అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తే బాగుంటుంది. పౌష్టికాహారం, ఆరోగ్యం, వైద్యం, విద్య, నీరు, పారిశుధ్యం, గృహ వసతి, వ్యక్తిగత హక్కులు, స్వేచ్ఛ తదితర అంశాల్లో ఏ జిల్లాలు ఏ స్థాయిలో ఉన్నాయో ఆ నివేదిక స్పష్టం చేసింది.

## యువత భవిత కోసమే లోకేష్ యువగళం




డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఈ నెల 27వ తేదీన కుప్పంలో యువగళం పేరుతో పాదయాత్ర ప్రారంభిస్తారు. ఈ యాత్ర నాలుగు వందల రోజులు. 4వేల కిలో మీటర్లు సాగి ఇచ్ఛాపురంలో ముగుస్తుంది. ఈ యాత్రలో అన్ని వర్గాల ప్రజలు,ముఖ్యంగా మహిళలు, మైనారిటీలు, అణగారిన వర్గాల సమస్యలు తెలుసుకుంటారు. ప్రధానంగా జగన్ యువకులను ఎలా మోసం చేశారో వివరించడానికి యువగళం అని పేరు పెట్టారు. జగన్ నిరుద్యోగ సమస్య పరిష్కరించడానికి ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని మాట ఇచ్చి తప్పారు. కొత్త పరిశ్రమలు రాక పోవడం, ఉన్న వాటిలో కొన్ని తరలి పోవడంతో నిరుద్యోగ సమస్య దారుణ పరిస్థితికి చేరుకున్నది. దీనికి ఆదివారం పోలీస్ ఉద్యోగాల కోసం పరీక్షలు రాస్తున్న నిరుద్యోగులే సాక్ష్యం. రాష్ట్రంలో 6100 పోలీస్ కానిస్టేబుళ్ళు, 411 సబ్ ఇన్స్పెక్టర్ పోస్టులకు గత అక్టోబర్ 20న ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. వయో పరిమితిని 24 నుంచి 26కు పెంచింది. కానిస్టేబుల్ పోస్టులకు 5,03,486 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో 3,95,415 మంది పురుషులు 1,08,071 మంది మహిళలు ఉన్నారు. అంటే ఒక ఉద్యోగానికి సగటున 83 మంది పోటీ పడుతున్నారు. వీరిలో 10 మంది పిహెచ్ డి చేసిన వారు, 94 మంది న్యాయ వాదులు, 1,55,537 మంది పట్టభద్రుల ఉండటం విశేషం. ఇంటర్ అర్హత కల ఉద్యోగానికి పిహెచ్ డి చేసిన వారు పోటీ పడటం ఇదే మొదటి సారి. కాగా సబ్ ఇన్స్పెక్టర్ పోస్టులకు 1,73,047 మంది పరీక్ష రాయనున్నారు. సాధారణ డిగ్రీ అర్హత ఉన్న ఈ ఉద్యోగానికి ఇంజనీరింగ్, ఇతర ఉన్నత అర్హతలు ఉన్న వారు దరఖాస్తు చేసుకున్నారు. వేలాది మంది విద్యావంతులైన నిరుద్యోగులు బ్రతుకు తెరువు కోసం పొరుగు రాష్ట్రాల రాజధానులైన హైదరాబాద్, చెన్నై, బెంగళూరుకు ఎక్కువగా వలస వెళ్లారు. అలాగే దేశంలోని ఇతర నగరాలకు, విదేశాలకు వెళుతున్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు పలు పరిశ్రమలను రాష్ట్రానికి ఆహ్వానించి నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం కృషి చేశారు. అమరావతి మహా నగరం గా నిర్మించి ఆదాయ వనరులను పెంచి, అభివృద్ధి సాధించాలని చూశారు. జగన్ అధికారంలోకి రాగానే అభివృద్ధిని మరచి అప్పులు మరిగి రాష్ట్రాన్ని దిగజార్చారు. ఈ నేపథ్యంలో లోకేష్ చారిత్రకంగా సుధీర్ఘ పాదయాత్ర చేపట్టారు. అయితే ప్రభుత్వం ఇంత వరకు అనుమతులు ఇవ్వలేదు. అయినా పాదయాత్ర కొనసాగి తీరుతుందని ఆయన ప్రకటించారు. వీలైనంత వరకు జాతీయ రహదారుల్లో కాకుండా గ్రామీణ ప్రాంతాలలో నడవాలని ఆయన సంకల్పించారు. దూరదృష్టితో అన్ని వర్గాల ప్రజల సమస్యలను సేకరించి వాటికి అక్షర రూపం కల్పించాలని ఆలోచిస్తున్నారు. దీని ద్వారా రాష్ట్రంలో అనూహ్యమైన మార్పు తేవడానికి కృషి చేస్తున్నారు.

# ప్రజావాణి



చైతన్యరథం

https://www.telugudesam.org/

ప్రతి వర్గానికి ఎన్నో హామీలు ఇచ్చిన జగన్ ఒక్కటి కుడా నేరవేర్చలేదు. ప్రతి వర్గానికి అన్యాయం చేశారు. అదే అన్ని వర్గాల గొంతుక యువగళం. యువతను ఉద్యోగం పేరిట నట్టేటా ముంచారు. - దేవినేని ఉమా, మాజీ మంత్రి

ఏమన్నారంటే



## సిఎం జగన్ వెయ్యిశాతం దళిత ద్రోహి: ఆనందబాబు

సిఎం జగన్ నూటికి వెయ్యిశాతం దళిత ద్రోహి అని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు అన్నారు. వైసీపీ దళిత ఎమ్మెల్యేలు తమ జాతికి జరుగుతున్న అన్యాయంపై ఆత్మవిమర్శ చేసుకోవాలని నక్కా ఆనందబాబు హితవుపలికారు. విజయవాడలో అంబేద్కర్ విగ్రహం పెట్టడం కాదని, అంబేద్కర్ స్మృతివనం నిర్మాణాన్ని పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. 24తో గడువు ముగుస్తున్న సబ్ ప్లాన్ యాక్ట్‌ను పదేళ్లు పొడిగించాలన్నారు. సబ్‌ప్లాన్ అమలుకు ప్రత్యేక చట్టం చేసి, దళితనిధులు దారి మళ్లకుండా చూడాలన్నారు. దళిత సంక్షేమానికి పెద్దపీట వేస్తానన్న జగన్, ముఖ్యమంత్రి అయ్యాక దళితులపై కత్తివేటు వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



## సుప్రీం తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు: బోండా

జీవో నెం.1పై జోక్యం చేసుకోలేమని సుప్రీంకోర్టు చెప్పడం ప్రభుత్వానికి చెంపపెట్టు అని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు బోండా ఉమా అన్నారు. జగన్ ప్రతిపక్షాలపై కక్ష్యసాధించేందుకు ప్రజాధనం వృధా చేస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారన్నారు. వైసిపి అరాచక పాలనలపై ప్రజల్లో తిరుగుబాటు మొదలైందన్నారు. ప్రతిపక్షాలు సభలు, సమావేశాలు నిర్వహించకుండా రాజ్యాంగ విరుద్దంగా జీవో నెం. 1 తెచ్చి ప్రజా స్వామ్యం గొంతు నొక్కేందుకు జగన్ ప్రయత్నించి విఫలమయ్యారన్నారు. అనైతిక, అప్రజాస్వామిక నిర్ణయాలతో ప్రజాగ్రహాన్ని అణగ దొక్కలేరని దుయ్యబట్టారు.



## ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే హౌస్ అరెస్టులు చేస్తారా: అచ్చెన్న

ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే హౌస్ అరెస్టులు చేసి ప్రతిపక్ష పార్టీ గొంతు నొక్కుతున్నారని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు మండిపడ్డారు. అనంతపురంలో మంత్రి ఉషశ్రీ చరణ్ రిసార్టు నిర్మిస్తున్న ప్రాంత పరిశీలనకు టిడిపి పిలుపునిస్తే గృహనిర్బంధాలకు పాల్పడటం అమానుషమన్నారు. కళ్యాణ దుర్గాన్ని కబ్జాల నగరంగా మార్చారని విమర్శించారు. సాక్షాధారాలతో సహా మంత్రి అవినీతిని భయపెట్టిన టిడిపి నాయకులను అక్రమ అరెస్టులు చేస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పు చేయకపోతే ఎందుకు భయపడాలని ప్రశ్నించారు. రైతులకు నీళ్లు ఇవ్వడం చేతగాదు కానీ, స్విమ్మింగ్ పూల్స్‌కు మాత్రం నీళ్లు ఇస్తారా అంటూ తీవ్రస్థాయిలో మండిపడ్డారు.



## రైతు భరోసా కేంద్రాలు కాదు బోగస్ కేంద్రాలు: సౌమ్య

వైసిపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు భరోసా కేంద్రాలు బోగస్ కేంద్రాలని నందిగామ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య విమర్శించారు. వైసిపి పాలనలో రాష్ట్రంలోని రైతాంగం అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, రైతులకు గిట్టుబాటు ధర రాకపోవడంతో అనేక మంది రైతులు నష్టపోతున్నారన్నారు. ఈ ప్రభుత్వంలో రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు వ్యవసాయం మానుకొనే పరిస్థితులు వచ్చాయన్నారు. రెండు లక్షల 80వేల టన్నులు ధాన్యం రైతులు పండిస్తే ప్రభుత్వం ఇప్పటి వరకు లక్ష 89 వేల టన్నుల ధాన్యం కొనుగోలు చేసిందన్నారు. ఈ ప్రభుత్వం రైతులను నట్టేటా ముంచుతుందన్నారు.

ఆర్థిక సాయం



## గుంటూరు మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత: మన్నవ

గుంటూరులో జనతా వస్త్రాల పంపిణీ సందర్భంగా మృతిచెందిన ముగ్గురి కుటుంబాలకు తమ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం అందించినట్లు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, నాట్స్ మాజీ అధ్యక్షుడు, ఎన్టీఆర్ ట్రస్ట్ డైరెక్టర్ మన్నవ మోహన్‌కృష్ణ శనివారం తెలిపారు. ఒక్కో కుటుంబానికి రూ.3,లక్షల 34వేల వంతున అందజేసినట్టు ఆయన తెలిపారు.మృతులకు ఆత్మశాంతి చేకూరాలని కోరుతూ, భవిష్యత్తులోనూ తమ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు మాకినేని పెద్ద రతయ్య, ఆలపాటి రాజా, నక్కా ఆనంద బాబు, గుంటూరు పశ్చిమ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాస్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిట్టాబత్తిన చిట్టిబాబు, రాష్ట్ర కార్యదర్శి కనపర్తి శ్రీనివాస్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మదమంచి శ్రీను, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫ్లెక్సీల నిషేధంతో లక్షలాది మంది రోడ్డున పడ్డారు

### టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

పర్యావరణ పరిరక్షణ కోసమంటూ ప్రత్యామ్నాయం ఏమీ చూపకుండా ఫ్లెక్సీలు నిషేధం విధించడంతో లక్షలాది మంది కుటుంబాలతో నడిరోడ్డున పడ్డారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రింటింగ్ పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న యజమానులు, ఉద్యోగులు, కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఫ్లెక్సీలు తయారు చేసే యూనిట్లపై ఆధారపడి జీవిస్తున్న వారితో కనీసం చర్చించకుండా ఆగమేఘాలపై ఫ్లెక్సీలను నిషేధం విధిస్తున్నట్టు ప్రకటించి జీవో నెంబర్ 65 తీసుకురావడం అనాలోచిత చర్యేనన్నారు. లక్షలాది మంది జీవనం ప్రశ్నార్థకమై ప్రభుత్వ పెద్దలకు తమ గోడు వెళ్లబోసుకోగా సడలింపుల తోనూ, కొన్ని హామీలిస్తూ జీవో నెంబర్ 75 విడుదల చేశారని పేర్కొన్నారు. సర్కారు ఇచ్చిన హామీలు నెరవేర్చ కుండానే సడలింపు గడువు ముగిసిపోయిందని, ఫ్లెక్సీ పరిశ్రమలపై ఆధారపడిన లక్షలాది మంది బతుకులు త్రిశంకుస్వర్గంలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్లెక్స్ ప్రింటర్‌ను క్లాత్ ప్రింటర్ మిషన్ గా అప్ గ్రేడ్ చేసు కునేందుకు ఆర్థిక సాయం అందిస్తా మని ఇచ్చిన హామీ మరిచిపోవడంతో, బ్యాంకర్లు లోన్లు ఇవ్వడంలేదన్నారు. ఫ్యాబ్రిక్ క్లాత్ అందుబాటులో లేదని, మిషన్లు అప్ గ్రేడ్ కి అవకాశంలేదని, ఇటువంటి పరిస్థితిలో నిషేధానికి మరింత సమయం ఇవ్వాలని కోరుతున్న ఫ్లెక్స్ యూనియన్ డిమాండ్‌ని సానుకూలంగా పరిశీలించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రత్యామ్నాయం చూపకుండా నిషేధించి తప్పు చేశారని, ఇప్పుడు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మరో తప్పు చేస్తూ ఫ్లెక్సీ పరిశ్రమలపై ఆధారపడిన లక్షలాది మందికి అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. మానవతా దృక్పథంతో ఆలోచించి మీరిచ్చిన హామీ మేరకు మిషన్ల అప్ గ్రేడు చేసుకోవడానికి బ్యాంకు రుణాలు ఇప్పించి, ఫ్యాబ్రిక్ క్లాత్ అందుబాటులోకి తెప్పించి, దీనికి తగిన శిక్షణ ఇచ్చిన తరువాతే ప్లాస్టిక్ ఫ్లెక్సీల నిషేధిస్తే బాగుంటుందని సూచించారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

వాట్సాప్ మరో ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఫొటోలు, వీడియోలు, ఎమోజీలు, స్టిక్కర్‌లను ఉపయోగించి విష్ చేసేలా మార్పులు చేసింది. దీనికోసం ప్లే స్టోర్, యాప్ స్టోర్ ద్వారా థర్డ్-పార్టీ యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవాలి.



# మీ ఫోన్ 5జీకి సపోర్ట్ చేస్తుందా మనకి కొత్త 5జీ ఫోన్ అవసరమా

మీ ఫోన్ 5జీకి సపోర్ట్ చేస్తుందా? లేదా? అనే విషయం తెలుసుకునేందుకు సులభ మార్గం ఉంది. 2019లో దేశంలో మొదటి 5జీ ఫోన్ రావడాన్ని పరిగణనలోకి తీసుకుంటే మీరు మీ ఫోన్ నెట్‌వర్క్ సెట్టింగ్స్‌ను లేదా మీ సిమ్ కార్డ్‌కు సంబంధించి ప్రిఫర్డ్ నెట్‌వర్క్‌ను పరిశీలించాల్సి ఉంటుంది. అది 5జీని కూడా సూచిస్తే, మీ ఫోన్ 5జీకి సపోర్ట్ చేస్తున్నట్టు లెక్క. మీ మొబైల్ నెట్‌వర్క్ సెట్టింగ్స్‌లో ఎక్కడా మీకు 5జీ అనేది కనిపించకపోతే, మీ ఫోన్ 5జీని సపోర్ట్ చేయదనే అర్థం. అలాంటప్పుడు మాత్రం మీరు 5జీని సపోర్ట్ చేసే కొత్త ఫోన్ కొనుక్కోవాలి. ఇప్పటికే పలు మెట్రో నగరాల్లో 5జీ లభ్యం కానుంది. మీరు ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, చెన్నై, హైదరాబాద్, బెంగళూరులలో నివసిస్తున్నట్లయితే, వేగవంతమైన ఇంటర్నెట్ స్పీడ్ అనుభూతి పొందేందుకు మీ వద్ద 5జీ ఫోన్ తప్పక ఉండాల్సిందే. 5జీ ఫోన్‌ను కొనడం ఎంతో ప్రయోజనకరం అవుతుంది. అహ్మదాబాద్, లక్నో, చండీగఢ్, గురుగ్రామ్, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి వంటి ఇతర నగరాల్లో 5జీ కనెక్టివిటీ మరికొన్ని రోజుల తరువాత రానుంది.




సలహాలు



## 5జీకి అప్‌గ్రేడ్ అవ్వమని మెసేజ్ వచ్చిందా?

ఫాస్టెస్ట్ 5జీ నెట్‌వర్క్ దేశంలోకి అందుబాటులోకి రావడంతో సైబర్ నేరగాళ్లు దీన్ని ఆసరా చేసుకుని రెచ్చిపోతున్నారు. 4జీ నుంచి 5జీ అప్‌గ్రేడ్ పేరుతో లింకులు క్రియేట్‌చేసి కస్టమర్ల నుండి భారీస్థాయిలో డబ్బును కొల్లగొడుతున్నారు. స్మార్ట్‌ఫోన్‌ను 5జీకి వెంటనే అప్‌గ్రేడ్ చేసుకోవాలంటూ ఈ హ్యాకర్లు పలువురికి ఫోన్లు చేస్తూ ఓటీపీ చెప్పాలని కోరుతున్నారు. వీరంతా యూపీఐ, బ్యాంకు యాప్‌లకు అనుసంధానం అయిన మొబైల్ నంబర్ల ద్వారా ఖాతాల్లోకి చొరబడే ప్రయత్నం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని టెక్ నిపుణులు హెచ్చరిస్తున్నారు. 4జీ నుంచి 5జీకి అప్‌గ్రేడ్ అవ్వాలని వచ్చే ఏ మెసేజ్‌ను నమ్మొద్దు చెబుతున్నారు.

## గాడ్జెట్స్




**అమెజాన్‌లో ఈ 43** ఇంచుల 4K రెజల్యూషన్ డిస్‌ప్లే టీవీ ధర రూ.28,999గా ఉంది. ఆండ్రాయిడ్ టీవీ ఆపరేటింగ్ సిస్టమ్, డాల్బీ ఆడియోకు సపోర్ట్ చేసే 24వాట్ల స్పీకర్లను ఈ వన్‌ప్లస్ 43వై1ఎస్ టీవీ కలిగి ఉంది.



**ఫేస్‌బుక్ పేరెంట్** కంపెనీ మెటా అదిరిపోయే స్పెసిఫికేషన్లతో ప్రీమియమ్ వర్చువల్ రియాలిటీ హెడ్‌సెట్‌ను లాంచ్ చేసింది. మెటా క్వెస్ట్ ప్రో పేరుతో ఈ వీఆర్ హెడ్‌సెట్‌ను మెటా కనెక్ట్ విడుదల చేసింది. మెటా సీఈవో మార్క్ జుకర్‌బర్గ్ ఈ హెడ్‌సెట్‌ను ఆవిష్కరించారు.

**లెనోవో ల్యాప్‌టాప్** 15.6 ఇంచుల డిస్‌ప్లేతో లభిస్తుంది. ఈ ల్యాప్‌టాప్ 11వ తరానికి చెందినది. ఇది 8 జీబీ ర్యామ్, 256 జీబీ ఎస్ఎస్‌డీ మెమొరీతో అందుబాటులోకి వస్తుంది. ఈ ల్యాప్‌టాప్ ప్రస్తుతం 41 శాతం తగ్గింపుతో లభిస్తుంది.



**కాలంతో పాటే** ఈ ఎయిర్ పోడ్స్ కూడా అప్‌గ్రేడ్ అవుతూ వచ్చాయి. మెల్లగా ప్రపంచంలో అత్యంత పేరెన్నికగన్న ఇయర్ ఫోన్స్‌గా ఎయిర్‌పోడ్స్ నిలిచాయి. యాపిల్ ఎయిర్ పోడ్స్ అనంతరం ఈ తరహా టెక్నాలజీతో ఎన్నో ఎయిర్ బడ్స్ వచ్చాయి. కానీ యాపిల్ ఎప్పటికీ యాపిలే. తాజాగా ఎయిర్ పోడ్స్ ప్రో పేరిట సరికొత్త ఇయర్ బడ్స్‌ను యాపిల్ అందుబాటులోకి తీసుకువచ్చింది.



**లావా బ్లేజ్ 5జి** ధర రూ. 10,999 అయితే లాంచింగ్ ఆఫర్ కింద రూ. 9,999కి కొనుగోలు చేసే అవకాశం అందిస్తుంది. గ్లాస్ బ్లూ, గ్లాస్ గ్రీన్ కలర్స్‌లో అందించారు.





**పాపులర్ మొబైల్** బ్రాండ్ మోటోరోలా నుంచి తక్కువ ధరలో మరో 4జీ స్మార్ట్‌ఫోన్ రానుంది. ఈ విషయాన్ని మోటోరోలా వెల్లడించింది. గతంలో గ్లోబల్ మార్కెట్‌లో లాంచ్ చేసిన ఈ మొబైల్‌ను ఇప్పుడు భారత్‌కు తీసుకొస్తోంది. రెండు కలర్ ఆప్షన్‌లలో అందుబాటులోకి రానుంది. మీడియాటెక్ హీలియో ప్రాసెసర్, 5000mAh బ్యాటరీతో వస్తుంది.

చైతన్యరథం

https://www.telugudesam.org/

జేడీఎస్ పార్టీకి చెందిన వారే కాదు. సిట్టింగ్ బీజేపీకి చెందిన ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరతారు. ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ వీరి సంఖ్య మరింత పెరుగుతుంది.

-డికె శివకుమార్, కెపిసిసి ప్రెసిడెంట్





# చెరకు కోతలో గలాటా, పోలీసులపై రైతుల దాడి: కేసు నమోదు

ఉత్తరప్రదేశ్‌లోని లఖింపూర్ ఖేరీలో చెరకు కోతకు సంబంధించిన వివాదాన్ని పరిష్కరించేందుకు ప్రయత్నించిన పోలీసు అధికారులపై కొంతమంది వ్యక్తులు దాడి చేశారు. ఆ గుంపు ఒక పోలీసు పిస్టల్‌ను లాక్కొని సోలీసులపై కర్రలతో దాడ చేసింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారమవుతోంది. పరారీలో ఉన్న నిందితులపై పోలీసులు కేసు నమోదు చేశారు. చెరకు నరికివేత విషయంలో తలెత్తిన వివాదాన్ని పరిష్కరించేందుకు పోలీసు బృందం ముడ సవరన్ పోలీస్ పోస్ట్ ఏరియాలోని ఛరాసి గ్రామానికి చేరుకున్నప్పుడు ఈ ఘటన జరిగింది. కొందరు దుండగులు పోలీసు సిబ్బందిపై దాడి చేసి అవుట్‌పోస్టు ఇన్‌చార్జి అరుణ్ కుమార్ అధికారిక పిస్టల్‌ను లాక్కెళ్లారు. చెరకు నరికివేత విషయంలో ఒక కుటుంబంలోని రెండు వర్గాల మధ్య వివాదం జరిగింది. ఇన్‌స్పెక్టర్ అరుణ్ కుమార్ ఇద్దరు కానిస్టేబుళ్లతో సంఘటనా స్థలానికి చేరుకోగా. చెరకు పొలంలో పంటలు కోసే విషయమై రెండు గ్రూపులు గొడవపడుతుండటం చూశారు. పోలీసుల బృందం వారిని శాంతింపజేసేందుకు ప్రయత్నించగా. వారు బృందంపై దాడి చేశారు. ఈ ఘటన మొత్తాన్ని ఓ అగంతకుడు వీడియో తీయగా. దాన్ని మరొకరు సోషల్ మీడియాలో వైరల్ చేశాడు. దాడి వీడియో వైరల్ కావడంతో, లఖింపూర్ ఖేరీ ఎస్పీ గణేష్ సాహా సంఘటనా స్థలాన్ని సందర్శించి, పోలీసులపై దాడి చేసిన ఆరుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

నిషేధం

## బౌద్ధ దేవాలయంలో ఓడ్కాతో ఉన్న రష్యన్ అరెస్టు

బొడి బిహార్‌లోని బౌద్ధ దేవాలయంలోకి మద్యం బాటిల్‌ను తీసుకెళ్లినందుకు రష్యా జాతీయుడు జైలు పాలయ్యాడని పోలీసు అధికారి శనివారం తెలిపారు. బోధ్‌గయ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం, మహా బోధి ఆలయ సముదాయం వద్ద విదేశీ పౌరుడు 10 ఎంఎల్ వోడ్కా బాటిల్‌తో పట్టుబడ్డాడు.



స్పష్టమైంది

## పాత భవనంలోనే పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు జనవరి 31న ప్రారంభమవుతాయి. మొదటి విడత ఫిబ్రవరి 13 వరకు కొనసాగుతాయి. పార్లమెంటు ప్రస్తుత భవనంలోనే ఉభయ సభలనుద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా తెలిపారు. కొత్త భవనంలో సభ నిర్వహించవచ్చన్న ఊహాగానాలకు ప్రస్తుతం స్వస్తి పలికారు.



వ్యాఖ్యలు

## ఆరోపణలు తీవ్రంగా ఉంటాయి:మంత్రి

కొందరు వ్యక్తులు చేసే ఆరోపణలు కొన్నిసార్లు తీవ్రంగా ఉంటాయని, అయితే అభియోగాల వెనుక ఉద్దేశం వేరేదో ఉంటుందని, దీనిని తనిఖీ చేయాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రి వికె సింగ్ అన్నారు. రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా చీఫ్, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై టాప్ రెజ్లర్లు చేసిన లైంగిక వేధింపుల ఆరోపణలపై అడిగిన ప్రశ్నకు మాజీ ఆర్మీ చీఫ్ స్పందించారు.

ఎంత నిర్లక్ష్యం

## కారు బానెట్‌పై మనిషి పడినా ఆపకుండా వెళ్లిపోయిన మహిళ



ఇటీవలి కాలంలో కార్లతో ఢీకొట్టి ఆపకుండా శరీరాలను ఈడ్చుకుపోతున్న ఘటనలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఒక సంఘటనకు సంబంధించిన వీడియోలో ఒక వ్యక్తి కారు బానెట్‌కు తగులుకున్నప్పటికీ డ్రైవర్ కారు నడుపుతూనే ఉంది. బెంగళూరులో ఓ వ్యక్తిని కారు బానెట్‌పై దాదాపు మూడు కిలోమీటర్లు ఈడ్చుకెళ్లారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ప్రియాంక, దర్శన్ అనే ఇద్దరు వేర్వేరు కార్లలో వెళ్తూ ఘర్షణపడ్డారు. అతను కారు ఆపడానికి ప్రయత్నించినప్పుడు ఆమె అతడిని కొట్టడం, తన కారు బోనెట్‌పై అతడు పడినా పట్టించుకోలేదు. ప్రియాంక కారును ఆపలేదని, మూడు కిలోమీటర్ల మేర డ్రైవ్ చేస్తూనే ఉందని డిసిపి లక్ష్మణ్ బి నింబర్గి తెలిపారు.

స్నేహపూర్వం

## భారత్-ఈజిప్ట్ మధ్య రక్షణ, భద్రత ఒప్పందాల యోచన

వచ్చే 24న గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముందుగా న్యూఢిల్లీకి చేరుకోనున్న ఈజిప్టు అధ్యక్షుడు అబ్దెల్ ఫట్టా ఎల్‌సిసి పర్యటన సందర్భంగా భారత్, ఈజిప్ట్ అరడజను ఒప్పందాలను కుదుర్చుకునే అవకాశం ఉంది. రక్షణ, భద్రత, నూతన ఇంధన కార్యక్రమాలపై సంభాషణలతో పాటు, కశ్మీర్‌పై పాకిస్థాన్ దూకుడు ప్రచారానికి ప్రతిస్పందిస్తూ కైరో మరింత జాగ్రత్తగా ఉన్న కైరో సంస్థ ఇస్లామిక్ కోఆపరేషన్ వంటి రంగాల్లో ఈజిప్టు ఆచరణాత్మక దౌత్యం ద్వారా మరింత దగ్గరైంది. సన్నిహిత సైనిక సంబంధాలకు చిహ్నం రిపబ్లిక్ డే పరేడ్.

# ప్రపంచం

చైతన్యరథం
https://www.telugudesam.org/



అప్పుడు నాకు ఎవరితో మాట్లాడాలో, దేని గురించి మాట్లాడాలో అర్థం కావడం లేదు. రష్యా అధ్యక్షుడు జీవించి ఉన్నారో లేదో నాకు కచ్చితంగా అర్థంకావడం లేదు. ఆయన జీవించి ఉన్నారా..?

- జెలెన్‌స్కీ, ఉక్రెయిన్ అధ్యక్షుడు



LISTEN

ఆల్ఫాబెట్‌కు జోడించిన దాదాపు 12,800 మంది ఉద్యోగుల కంటే ఈ వారంలో కోతలు తగ్గాయి. యుఎస టెక్ దిగ్గజాలు యూరోపియన్ యూనియన్‌లో కూడా పరిశీలనను ఎదుర్కొంటున్నాయి.

# ఆల్ఫాబెట్లో కట్!

## భారీ సంఖ్యలో ఉద్యోగాల కోత

ఒక్కొక్క టెక్ దిగ్గజం ఆర్థికమాంద్యంతో విలవిల్లాడుతున్నాయి. రోజుకో దిగ్గజ కంపెనీ తమ ఉద్యోగులకు లేఆఫ్‌లు ప్రకటిస్తుండడంతో వాళ్లంతా ఏంచేయాలో దిక్కుతోచని స్థితిలో పడిపోతున్నారు. ఫేస్‌బుక్, వాట్సాప్, యూ ట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, అమెజాన్...ఇలా రోజుకో కంపెనీ ఉద్యోగులకు ఉద్వాసన పలుకుతున్నాయి. ఇప్పుడు తాజాగా ఈ జాబితాలో గూగుల్ పేరెంట్ సంస్థ (మాతృసంస్థ) ఆల్ఫాబెట్ కూడా చేరింది. పై కంపెనీ కంటే అత్యధిక సంఖ్యలో ఆల్ఫాబెట్ ఉద్యోగులకు లేఆఫ్‌లు ప్రకటించింది. వాషింగ్టన్‌పోస్టు ఇచ్చిన వివరాల ప్రకారం ఈ సంఖ్య 2,000,000 కాగా 12 వేల మంది ఉద్యోగాలకు కోత కోసేందుకు సిద్ధంగా ఉందని వాల్‌స్ట్రీట్ జర్నల్, బీబీసీ తెలియజేశాయి. మొత్తం మీద ఆల్ఫాబెట్‌లో ఈ ఉద్యోగాల కోత ఆరు శాతానికి తక్కువ ఉండదని తెలుస్తోంది. మైక్రోసాఫ్ట్ 10,000 ఉద్యోగాలు పోతాయని ప్రకటించిన కొన్ని రోజుల తర్వాత, అమెజాన్ 18,000 ఉద్యోగాల కోతలను ప్రకటించింది. అనంతరం ఆల్ఫాబెట్ చర్యలు వస్తాయి. వారాల తర్వాత ఇది వస్తుంది. రిక్రూట్‌మెంట్ మరియు ఇంజినీరింగ్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా ఆల్ఫాబెట్ వర్క్‌ఫోర్స్‌లో 6% మందిపై కోతలు ప్రభావం చూపుతాయి. ఉద్యోగాలు కోల్పోయే వారు ఇంతకాలం తమకు సహకరించినందుకు గూగుల్ మరియు ఆల్ఫాబెట్ సీఈఓ సుందర్ పిచాయ్ కృతజ్ఞతలు తెలిపారు. ఇలా తొలగింపులు సౌకర్యం కాకపోయినా తప్పనిసరి పరిస్థితని, భవిష్యత్తులో వారి సహకారం తప్పక తీసుకుంటామని ఆయన చెప్పారు. అమెరికాలోని ఉద్యోగుల కోసం పిచాయ్ విభజన ప్యాకేజీలు ప్రకటించారు. వారు కనీసం 16 వారాల జీతం, 2022 బోనస్, చెల్లింపు సెలవులు, ఆరు నెలల ఆరోగ్య కవరేజీ పొందుతారు. వాల్ స్ట్రీట్ కోతలను స్వాగతించింది. స్టాక్ మార్కెట్ ప్రారంభానికి ముందు ఎలక్ట్రానిక్ ట్రేడింగ్‌లో ఆల్ఫాబెట్ షేర్లు 3.5% పెరిగాయి.

ఎంపిక

## న్యూజిలాండ్ నూతన ప్రధాని కిస్ హిప్కిన్స్

జసిందా ఆర్డెర్న్ రాజీనామాతో న్యూజిలాండ్ తరువాతి ప్రధానమంత్రిగా కిస్ హిప్కిన్స్ ఎన్నిక కానున్నారు. ప్రధాని పదవికి ఆయన ఒక్కరే నామనేషన్ దాఖలుచేశారు. ఆయన్నే తమ నేతా ఎంపీలు ఎన్నికోవడంతో ఆయన ఆ పదవిని అధిష్టించడం ఖాయంగా కనిపిస్తోంది.



## ఆయుధాల పంపిణీ త్వరగా చేయండి:ఉక్రెయిన్

రష్యన్ క్షిపణులు, ఇతర ఆయుధాల దాడులతో సతతమతమవుతూ గుక్కతిప్పుకోలేని పరిస్థితిల్లో ఉన్న ఉక్రెయిన్ ఇప్పుడు పశ్చిమ దేశాలు అందించే ఆయుధాల కోసం ఎదురుచూస్తోంది. రష్యాదాడులను నిలువరించాలంటే తమకు ఆయుధాల అవసరం ఎంతో ఉందని, వెంటనే ఆయుధాలు పంపేందుకు వేగవంతమైన చర్యలు తీసుకోవాలని ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ, విజ్ఞప్తిచేశారు.

## అధ్యక్ష పదవి రేసులో భారత సంతతి నిక్కీ హేలీ

అమెరికాలో అధ్యక్ష పదవి ఎన్నికకు అక్కడి రాజకీయ పార్టీలు ఇప్పటినుంచే సన్నద్ధమవుతున్నాయి. ప్రధాన రాజకీయ పార్టీలైన రిపబ్లికన్, డెమొక్రాట్లలో అధ్యక్ష పదవి రేసులో ఎవరు ఉండనున్నారనే విషయంపై ఆసక్తి నెలకొంది. ఈ క్రమంలో ప్రముఖ ఇండో-అమెరికన్, రిపబ్లికన్ నేత నిక్కీ హేలీ(51) తాను కూడా అధ్యక్ష పదవి రేసులో ఉండనున్నట్లు ముందస్తు సంకేతాలు ఇచ్చారు. దేశాన్ని కొత్త దిశలో తీసుకెళ్లగలిగే నాయకురాలిని తానే అన్నారు.



2019-2025లో 295 బిలియన్ యూరోల నుంచి 2024-2030లో ఫ్రాన్స్ సైనిక బడ్జెట్‌కు 400 బిలియన్ యూరోలు (433.16 బిలియన్ డాలర్లు) కేటాయించనున్నామని అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ శు క్రవారం తెలిపారు. 2019-2025 రక్షణ బిల్లు గత దశాబ్దాల్లో దీర్ఘకాలికంగా తక్కువ పెట్టుబడి తర్వాత సామర్థ్యాలను తిరిగి పెంచడం ప్రారంభించేందుకు ఉద్దేశించిందని మాక్రాన్ చెప్పారు.

అంగీకారం

## ఐఎంఎఫ్ షరతులకు పాక్ అంగీకారం

అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్) నిర్దేశించిన నాలుగు ప్రధాన షరతులకు పాకిస్థాన్ అంగీకరించింది. దీంతో బెయిల్ అవుట్ కార్యక్రమాన్ని అమలుచేయడానికి మార్గం సుగమమవుతోంది. ఇందుకు సంబంధించి ఐఎంఎఫ్ బృందాన్ని పంపవలసిందిగా పాక్ విజ్ఞప్తిచేసింది. నగదు కొరతతో ఉన్న పాకిస్థాన్ గత సంవత్సరం 2019లో మొదట ఆమోదం పొందిన ఆరు బిలియన్ డాలర్ల సాయాన్ని అంతర్జాతీయ ద్రవ్య నిధి పునరుద్ధరించింది.

చైతన్యరథం
https://www.telugudesam.org/

# చిత్రం

"కల్చరల్ ట్రిప్‌లో భాగంగా గౌతమ్ మొదటిసారి సొంతంగా విదేశాలకు వెళ్లారు. నాలోని ఓ భాగం నన్ను వదిలి వెళ్లినట్లు అనిపించింది. రోజంతా శూన్యంగా గడిచింది."

-నమ్రత శిరోద్కర్







**19** అంతర్జాతీయ పురస్కారం 'బాఫ్టా' అవార్డుల వేడుక ఫిబ్రవరి 19వ తేదీన జరగనుంది.



## రాజమౌళికి జేమ్స్ కామెరూన్ అదిరిపోయే ఆఫర్

హాలీవుడ్ దిగ్గజ దర్శకుడు జేమ్స్ కామెరూన్ రాజమౌళికి అదిరిపోయే ఆఫర్ ఇచ్చారు. 'ఆర్‌ఆర్‌ఆర్' చూసి ఫిదా అయిన జేమ్స్ భవిష్యత్తులో జక్కన్నకు హాలీవుడ్‌లో సినిమా చేసే ఉద్దేశం ఉంటే తనని సంప్రదించాలని కోరారు. దీనికి సంబంధించిన ఓ వీడియోను 'ఆర్‌ఆర్‌ఆర్' టీమ్ నెటిజన్లతో పంచుకుంది. ఇటీవల అమెరికాలో జరిగిన ఓ కార్యక్రమంలో కామెరూన్‌ను రాజమౌళి కలిసిన విషయం తెలిసిందే. 'ఆర్‌ఆర్‌ఆర్' గురించి చాలాసేపు మాట్లాడుకున్నారు. వీరిద్దరి మాటలతో రాజమౌళి అమితానందం పొందారు. ఈ మొత్తం సంభాషణకు సంబంధించిన ఓ స్పెషల్ వీడియోను 'ఆర్‌ఆర్‌ఆర్' టీమ్ శనివారం విడుదల చేసింది.

## సరోగసీ కూడా అంత సులువేం కాదు

ప్రియాంక చోప్రా, నిక్ జోనాస్ దంపతులు సరోగసీ ద్వారా బిడ్డను పొందడంపై పలు విమర్శలు వచ్చిన సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా ప్రియాంక స్పందించింది. "నా కూతురు మాల్తీ పుట్టినప్పుడు నేను ఆపరేషన్ థియేటర్లోనే ఉన్నాను. కొన్ని రోజులు ఇంక్యుబేటర్‌లో ఉంచారు. ఆ సమయంలో డాక్టర్లు, నర్సులు దేవుడి ప్రతిరూపాల్లా నిలిచి నా కూతురుని కాపాడారు. నాకు ఆరోగ్య సమస్యలు ఉన్నాయి. అందుకే సరోగసీని ఎంచుకున్నాం. అంతేకానీ అందం తగ్గిపోతుందనే ఇలా చేశాననడం చాలా బాధకలిగించింది. సోషల్ మీడియా ట్రోల్స్ ప్రభావం నా బిడ్డపై పడకూడదని ఆమె ఫొటోని కూడా ఎక్కడా చూపించ లేదు. సరోగసీ కూడా అంత సులువేం కాదు. ఆరు నెలల పాటు వెతికితే ఓ మనసున్న మహిళ ఒప్పుకుంది. అందుకే ఆమె పేరు కూడా కలిసేలా నా కూతురికి మాల్తీ మారీ చోప్రా జోనాస్ అని పేరు పెట్టాం"అని చెప్పింది.

# క్రీడలు



భారత్, న్యూజిలాండ్ మధ్య 3వ వన్డే మ్యాచ్ జనవరి 24న జరగనుంది.



## మేరీకోమ్ సారథ్యంలో విచారణ కమిటీ

భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్‌ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ రెజ్లర్లు నిరసన చేపడుతున్న విషయం తెలిసిందే. అయితే ఆ రెజ్లర్లు తమ నిరసనను విరమిస్తున్నట్లు ప్రకటించారు. ఏడుగురు సభ్యులతో ఇండియన్ ఒలింపిక్ సంఘం ఓ విచారణ కమిటీని ఏర్పాటు చేసింది. బ్రిజ్‌పై వచ్చిన ఆరోపణలను ఆ కమిటీ విచారించనుంది. మేటి బాక్సర్ మేరీ కోమ్ నేతృత్వంలో ఆ విచారణ కొనసాగనుంది. ఆ ప్యానెల్‌లో డోలా బెనర్జీ, అలకనంద అశోక్, యోగేశ్వర్ దత్, సహదేవ్ యాదవ్‌లు సభ్యులుగా ఉంటారు.

### నేటి మ్యాచ్‌లు

బ్రిస్బేన్ హీట్ x మెల్‌బోర్న్ స్టార్స్
(ఉ.8.10 నుంచి)

# విజృంభించిన భారత బౌలర్లు 108 పరుగులకే కివీస్ ఆలౌట్

కివీస్‌తో జరుగుతున్న రెండో వన్డేలో భారత బౌలర్లు విజృంభించారు. టీమిండియా బౌలర్ల ధాటికి రాయ్‌పూర్‌లో జరుగుతున్న రెండో వన్డేలో న్యూజిలాండ్ 34.3 ఓవర్లలో 108 పరుగులకే ఆలౌటయ్యింది. కుల్దీప్ యాదవ్ బౌలింగ్‌లో టిక్నర్ ఎల్బీగా ఔటో అయ్యాడు. దాంతో 34.3 ఓవర్లలోనే ఆ జట్టు ఇన్నింగ్స్ ముగిసింది. భారత బౌలర్లు పదునైన బౌలింగ్‌తో కివీస్ టాపార్డర్ కుప్పకూల్చారు. దాంతో పవర్ ప్లేలో ఆ జట్టు 4 వికెట్లు కోల్పోయి 15 రన్స్ మాత్రమే చేసింది. పేస్ ద్వయం షమీ, సిరాజ్‌కు తోడు ఆల్‌రౌండర్లు హార్దిక్ పాండ్యా, శార్దూల్ ఠాకూర్ వికెట్లు తీయడంతో ఆ జట్టు పీకల్లోతు కష్టాల్లో పడింది. ఓపెనర్ కాన్వే(7), డారెల్ మిచెల్ (1), నికోలస్(2), ఫిన్ అలెన్(0) విఫలమయ్యారు. ఒకదశలో ఆ జట్టు 50 పరుగుల లోపే ఆలౌట్ అవుతుందనిపించింది. కానీ, గ్లెన్ ఫిలిప్స్, బ్రేస్‌వెల్ ఆదుకోవడంతో స్కోర్ చేసింది. వీళ్లిద్దరూ ఆరో వికెట్‌కు 41పరుగలు సాధించారు. ఫిలిఫ్స్, శాంటర్న్‌తో కలిసి 47 రన్స్ జోడించాడు. వాషింగ్టన్ సుందర్ వరుస ఓవర్లలో రెండు వికెట్లు తీసి కివీస్‌ను దెబ్బకొట్టాడు. ల్యూక్ ఫెర్గూసన్, గ్లెన్ ఫిలిప్స్‌ను ఔట్ చేశాడు. దాంతో కివీస్ 108 రన్స్‌కు ఆలౌట్ అయింది. న్యూజిలాండ్‌తో తొలి వన్డేలో భారీ స్కోరు సాధించినా స్వల్ప తేడాతో టీమిండియా గట్టెక్కింది. చివర వరకు పట్టు సడలించకుండా పోరాడాలనే గుణపాఠం బౌలర్లకు తెలిసొచ్చింది. ఈ క్రమంలో సిరీస్ విజయంపై కన్నేసిన భారత్.. రాయ్‌పుర్ వేదికగా కివీస్‌తో రెండో వన్డేకు సిద్ధమైంది. మరోవైపు కివీస్ కూడా గెలిచి సిరీస్ రేసులో నిలవాలనే కృతనిశ్చయంతో ఉంది. ఈ క్రమంలో టాస్ నెగ్గిన టీమ్‌ఇండియా సారథి రోహిత్ శర్మ బౌలింగ్ ఎంచుకొన్నాడు.



# తెలంగాణ




తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం వస్తుంది. తమకు అధికారంలో భాగస్వామ్యం కల్పించడం ద్వారా సంక్షేమానికి బాటలు వేసిన, టీడీపీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు బీసీలంతా కంకణబద్ధులై వున్నారు.
– కాసాని జ్ఞానేశ్వర్, టీటీడీపీ అధ్యక్షుడు

## యువగళం పాట అవిష్కరించిన కాసాని

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జనవరి 27వ తేదిన "యువగళం" పేరుతో చేపట్టనున్న పాదయాత్ర సందర్భంగా మదనపల్లి తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పులి స్వరూప్ తయారు చేయించిన పాటను తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ శనివారం ఎన్టీఆర్ భవన్లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శులు అజ్మీరా రాజునాయక్, తాళ్లూరి జీవన్ కుమార్, అధికార ప్రతినిధి బాలసుబ్రమణ్యం, కార్యనిర్వాహక కార్యదర్శి షకీలారెడ్డి, తెలుగురైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కసిరెడ్డి శేఖర్ రెడ్డి, తెలుగుమహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యదేవర లత, టీడీపీ నాయకులు కాసాని వీరేష్, కట్టా సుధీర్ తదితరులు పాల్గొన్నారు.





## పనామా కూడలికి ఎన్టీఆర్ చౌరస్తాగా పేరుమార్పు

హైదరాబాద్ వనస్థలిపురం పనామా గోడౌన్ వద్ద కూడలికి ఎన్టీఆర్ చౌరస్తాగా నామకరణం చేశారు. ఆ చౌరస్తా ఇక మీదట ఎన్టీఆర్ చౌరస్తాగా వ్యవహరించాలని స్థానిక శాసనసభ్యులు సుధీర్ రెడ్డి మీడియా ప్రతినిధుల సమక్షంలో ప్రకటించటం విశేషం. ఆ కూడలిలో ఇప్పటికే ఎన్టీఆర్ భారీ కాంస్య విగ్రహం వుంది. యలమంచిలి భాను ప్రసాద్ ఫౌండేషన్ ద్వారా ఆ కూడలిలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఎన్టీఆర్ అభిమానులు అయిన భానుప్రసాద్, కృష్ణమూర్తి తదితరులు ఎన్టీఆర్ చౌరస్తాగా నామకరణం చేయాలని ప్రతిపాదించగా, స్థానిక శాసనసభ్యులు ఆ దిశగా నిర్ణయం తీసుకొని, బహిరంగంగా ప్రకటించటం అభినందనీయం. ఎన్టీఆర్ మరణించిన 18వ తేదీన ప్రతినెలా ఫౌండేషన్ ద్వారా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అంతేగాక పేద విద్యార్థులకు అవసరమైన ఆర్థిక సహాయం అందజేస్తున్నట్టు సంస్థ ప్రతినిధులు తెలిపారు. త్వరలో ఆ కూడలి ప్రాంతంలో ఏర్పాటు కానున్న ఫ్లై ఓవర్‌కు సైతం ఎన్టీఆర్ పేరు పెట్టాలని వారు విజ్ఞప్తి చేశారు.  కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ వెంకటేశ్వర రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు సామా రంగారెడ్డితో పాటు రామ్ గౌడ్ తదితరులు పాల్గొని ఎన్టీఆర్ చౌరస్తాగా నామకరణం చేయుటానికి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### సంక్షిప్తం

**భేటి**

టీటీడిపి అధ్యక్షలు కాసాని జ్ఞానేశ్వర్‌తో ఎమ్ఆర్‌పిఎస్ నాయకుడు మంద కృష్ణ మాదిగ శనివారం భేటీ అయ్యారు. వారిరువురి భేటి కేవలం మర్యాద పూర్వకంగానే జరిగినటు తెలిపారు.

**డిమాండ్**

ఎపి ప్రజల ఆత్మాభిమానాన్ని కించ పరిచేలా కేసిఆర్ మాట్లాడారని బిజేపి ఎంపి జివిఎల్ నరసింహారావు పేర్కొన్నారు. క్షమాపణ చెప్పాకే రాజకియాలు చేయలన్నారు.

**పర్యటన**

తెలంగాణలో ప్రధాని మోడి పర్యటన ఖరారైంది. ఫిబ్రవరి 13న వివిధ అభివృద్ధి పనులకు ప్రధాని శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం పెరేడ్ గ్రౌండ్‌లో జరిగే బహిరంగ సభలో ప్రధాని పాల్గొంటారు.

### సమావేశం

టిడిపి రాష్ట్ర పార్టీ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ఈ నెల 23వ తేది ఉదయం 11 గంటలకు రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశం జరుగుతుంది. దీనికి టిటిడిపి అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అధ్యక్షత వహిస్తారు. ఈ సమావేశంలో పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, కేంద్ర కమిటీ సభ్యులు, రాష్ట్ర కమిటీ సభ్యులు, రాష్ట్ర అనుబంధ కమిటీ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొంటారు.



LISTEN

వనపర్తి నియోజకవర్గంలో పెబ్బేరులో శనివారం పశుబల ప్రదర్శనను ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి.

**ప్రదర్శన**

## పశుప్రదర్శన ప్రారంభించిన రావుల



పెబ్బేరు మునిసిపాలిటీలో జరిగిన చౌడేశ్వరి అమ్మవారి జాతర సందర్భంగా జరిగిన పశు బల ప్రదర్శన పోటీలలో పాల్గొని నిర్వహితులైన రైతు సంఘం ప్రతినిధులను తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు డి.అచ్యుత రామారావు, ఏర్పుల వెంకటయ్య యాదవ్, పోతులపల్లి యాదయ్య సాగర్, రాజశేఖర్, గోల్డ్ బాలస్వామి, మాధవరెడ్డిలు పాల్గొన్నారు.

**క్రీడలు**

## వంగపల్లిలో 27,28,29న కబడ్డీ పోటీలు

భువనగిరి జిల్లా వంగపల్లి కేసరి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 27,28,29 తేదీల్లో నిర్వహించే రాష్ట్ర స్థాయి కబడ్డీ, వాలీబాల్ క్రీడోత్సవాల ప్రారంభోత్సవానికి హాజరు కావాలని శుక్రవారం ఎన్టీఆర్ భవన్లో తెలుగుదేశం తెలంగాణ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ టీడీపీ భువనగిరి పార్లమెంట్ అధ్యక్షుడు కృష్ణమాచారి ఆధ్వర్యంలో క్రీడోత్సవాలకు ఆహ్వానించారు.